విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 14 మార్చి 2025 8 పేజీలు

కబ్జాల్లో ఫుట్‌పాత్

గాలిలో పాదచారుల ప్రాణాలు



- బాపట్ల జిల్లా కేంద్రంలో ఫుట్‌పాత్‌లపై వ్యాపార సముదాయాలు
- పార్కింగ్ స్థావరాలుగా రోడ్డు మార్జిన్లు
- నడిచేందుకు దారి లేక పాదాచారుల ఇబ్బందులు
- జిల్లా కేంద్రంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య
- కబ్జాలు తొలగింపులో అధికారుల మీనమేషాలు
- ఇటీవల లారీ కిందపడి మహిళ మృతి
- ఆక్రమణలు తొలగించుకుంటే సమస్య జఠిలమే

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : జిల్లా కేంద్రం బాపట్లలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుంది. గత వైసీపీ ప్రభుత్వంలో నూతనంగా బాపట్ల జిల్లాను ఏర్పాటు చేయటంతో జిల్లా కేంద్రం దృష్ట్యా ప్రజలు వాహనాల రవాణా సౌలభ్యం కోసం వైసీపీ పాలనలో రోడ్లు విస్తరణ చేసి ఇరువైపుల పుట్‌పాత్‌లు ఏర్పాటు చేశారు. అయితే పట్టణంలో ఫట్‌పాత్‌లు అన్నీ వ్యాపార సముదాయాలకు నెలవుగా మారాయి. దర్జాగా ఫుట్ పాత్‌లను ఆక్రమించి పలు రకాలైన వ్యాపారాలు చేసుకుంటున్నారు. అదేవిధంగా రోడ్ల పక్కన వ్యాపార సముదాయాలు ఉన్న వారికి పార్కింగ్ లేకపోవటంతో పార్కింగ్ స్థలం లేక రోడ్లపైనే వాహనాలు పెట్టడం వల్ల ట్రాఫిక్ సమస్య జట్టిలంగా మారింది. దీంతో తరచుగా పట్టణంలో రోడ్డు ప్రమాదాలు మిగతా 2 లో ...

రికవరీపై దృష్టి పెట్టాలి

డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది అన్ని రుణాలు రికవరీపై దృష్టి పెట్టాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ టి.నారాయణ సిబ్బందిని కోరారు. గురువారం ఒంగోలులోని స్థానిక టిటిడిసి కార్యాలయంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్‌లు, ఏరియా కోఆర్డినేటర్‌లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్‌లు సమీక్షా సమావేశం నిర్వహించారు. డిపియంలు, ఏరియా కోఆర్డినేటర్‌లు మండల స్థాయి అధికారులతో తీసుకున్న రుణాలను త్వరితగతిన రికవరీ చేయించి కొత్త రుణాలను ఇప్పించాలని సిబ్బందికి సూచించారు. ఇక నుంచి ప్రతి 15 రోజులుకు ఒక సారి జిల్లా స్థాయిలో సమీక్ష ఉంటుంది అని తెలిపారు. మండలం వారీగా సిబ్బంది అందరూ తో అన్ని కాంపోనేంట్స్ సమీక్ష నిర్వహించారు. స్త్రీ నిధి, ఉన్నతి, జీవనోపాధులు, కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ నిధులు తదితర రుణాలు త్వరగా రికవరీ చేయించి.. కొత్త రుణాలను యస్ సి,, యస్ టి,, బిసిలకు ప్రాధాన్యత ఇచ్చి జిల్లా ను ముందుంజలో ఉండేటట్లు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్‌లు నరసింహారావు, డెవిడ్, స్రీ నిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హర్షవర్ధన్, ఏరియా కోఆర్డినేటర్ లు, కళ్యాణ్, అంబేద్కర్, సుధాకర్, సనిత అన్ని మండలాలు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్‌లు, సిసిలు, 38 మండలాలు సిసిలు అందరూ పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం
- సమస్యాత్మక కేంద్రాల వద్ద 144 సెక్షన్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లాలో పకడ్బందీగా 10వ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం తెలిపారు. జిల్లాలో 103 కేంద్రాలలో 16,799 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్నాయన్నారు. జిల్లాలో మొత్తం 16,799 కాగా వారిలో 8482 విద్యార్థులు మిగతా 2 లో ...

గృహనిర్మాణాలకు ప్రభుత్వసాయం

- లబ్ధిదారులకు తెలియజేయాలి
- అధికారులతో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి, ఎస్టి, బిసి లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి ఆర్థిక తోడ్పాటు కల్పిస్తూ అదనపు సాయంగా రూ.50 వేల నుండి ఒక లక్ష రూపాయలు మంజూరు చేస్తున్న నేపథ్యంలో, క్షేత్ర స్థాయిలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఈ విషమై అవగాహన కల్పిస్తూ త్వరగా ఇల్లు నిర్మించుకునేలా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి, గృహ నిర్మాణాల పురోగతి, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అమలు, ఐజిఓటి కర్మయోగి వెబ్ పోర్టల్ నిర్వహణ తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా, జిల్లాలో 2029 నాటికి 'అందరికీ గృహనిర్మాణం' అనే లక్ష్యాన్ని సాధించేందుకు, అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలు, బీసీ లబ్దిదారులకు రూ.50వేలు, ఎస్టీ లబ్దిదారులకు 75 వేలు, పీవీటీజీ లబ్ధిదారులకు లక్ష రూపాయలు అదనపు ఆర్థిక సహాయం అందిస్తోందని, క్షేత్ర స్థాయిలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఈ విషమై గృహ నిర్మాణా లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ త్వరగా ఇల్లు నిర్మించుకునేలా దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధి కారులను, ఎంపిడిఓలను ఆదేశించారు. ఈ నెల 15వ తేదీ మిగతా 2 లో ...

మత సామరస్యం పాటిస్తూ 'హోలీ' జరుపుకోవాలి : ఎస్పీ

4లో

జగన్‌ను కలిసిన 'చుండూరి'

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నియోజక వర్గం వైఎస్‌ఆర్సిపి సమన్వయకర్త చుండూరి రవి బాబు తాడేపల్లి వైఎస్‌ఆర్సిపి కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డిని పూలు బోకే, శాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్‌ఆర్సిపి అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఫీజు పోరు నిరసన ర్యాలీ విజయవంతం చేసినందుకు వైఎస్‌ఆర్సిపి ఒంగోలు నియోజకవర్గము ఇంచార్జీగా కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల పోరాటం చేస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు.

నాట్స్ తెలుగు సంబరాలకు మాజీ ఎమ్మెల్యే కదిరికి ఆహ్వానం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : అమెరికాలోని ఫ్లోరిడా నగరంలో జూలై 4,5,6 తేదీలలో జరిగే నాట్స్ అమెరికా తెలుగు సంబరాలకు హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావుకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) అధ్యక్షులు మదన్ పాములపాటి ఆహ్వాన పత్రికను శీలంవారిపల్లి గ్రామంలో గురువారం అందజేశారు. నాట్స్ ఆధ్వర్యంలో అమెరికా తెలుగు సంబరాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని తప్పని సరిగా హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును కోరారు. ఈ కార్యక్రమంలో సీఎస్ పురం ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు నాయిదు నారాయణ, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు గ్రంధి హేమ సుందరం, మాజీ ఎంపిటీసి సభ్యులు మురం కాశిరెడ్డి, మాజీ నీటి సంఘం అధ్యక్షులు తోట వెంక టేశ్వర్లు, కదిరి రమణయ్య, చావా వెంకటేశ్వర్లు ఉన్నారు.

యువ రచయితలుగా 'కమలా' విద్యార్థులు

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక కమలా హైస్కూలు (సి.బి.ఎస్.ఇ)లో 8వ తరగతి విద్యార్థులు వివిధ అంశాల మీద 35 పుస్తకాలు రచించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించి "పుస్తక ఆవిష్కరణ" కార్యమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ బి. సహదిత్ వెంకట్ త్రివినాగ్ హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన గావించి తదనంతరం విద్యార్థుల నుద్దేశించి ఆయన మా ట్లాడుతూ పుస్తకాలు రచించడం అనేది అంత సులువైన విషయం కాదని, కమలా హైస్కూలు విద్యార్థులు పుస్త కాలు రచించడం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసారు. విద్యార్థుల యొక్క ప్రతిభను ప్రసం సిస్తూ, ఈ పుస్తకాలు రంచించడంలో సహకరించిన వారి ఉపాధ్యాయులను, యాజమాన్యాన్ని అభినందించారు. సి.బి.ఎస్.ఇ పాఠశాలలో మాత్రమే ఇటువంటి పాఠ్య ప్రాణాళిక మరియు విద్యా ప్రమాణాలు ఉంటాయి అని వెల్లడించారు. విద్యార్థులు రచించిన ఈ పుస్తకాలు అమెజాన్‌లో కొను గోలు చేయుటకు సౌలభ్యం కలదని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్వరూప్ రంజన్ తెలియజేశారు. ఈ కార్య క్రమానికి పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ పి.పవన్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ పి.సింధుజ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

పకడ్బందీగా ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థినిలు 8317 మంది విద్యార్థులు 103 పరీక్ష కేంద్రలలో పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు కావలసిన త్రాగు నీరు,విద్యుత్,టాయిలెట్,మెడికల్ సౌకర్యం మొదలగు వసతులు కల్పించినట్లు తెలిపారు.ప్రతి విద్యార్థికి వారి హాల్‌టికెట్‌పై ఆర్టిసి బస్‌లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, సకాలంలో బస్సులు త్రిప్తే విధంగా తగు సూచనలు చేశామని తెలిపారు. కలెక్టర్ ఆదేశానుసారం సమస్యాత్మక కేంద్రల వద్ద 144 సెక్షన్ విధించి సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేశామన్నారు.పరీక్షా కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ షాప్‌లు ఉండకూడదని తెలిపారు.

రైతు ఆత్మహత్యపై విచారణ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకంలో రైతు ఆత్మహత్య ఘటనపై మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ విచారణ చేపట్టారు. ఈ విచారణ కార్యక్రమం గురువారం చేపట్టారు. గత ప్రభుత్వ కాలంలో సెప్టెంబర్ 2023 సంవత్సరంలో అళ్ళ వెంకటేశ్వర్లు అప్పుల బాధ తాళలేక పురుగుమందు తాగి మృతి చెందాడు.అయితే గత ప్రభుత్వ కాలంలో దానికి సంబందించిన నివేదికను అధికారులు ప్రభుత్వానికి అందించారు. అందించిన కొన్ని రోజుల వ్యవదిలోనే ప్రభుత్వం మారింది. ఇప్పుడు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోరి అడుగున పడ్డ నివేదికలను బయటకు తీయించి విచారన చెప్పటింది. అందులో భాగంగా గురువారం సబ్ కలెక్టర్ మృతి చేసిన రైతు కుటుంబ సభ్యులను పరామర్శించి విచారణ చేపట్టారు. వెంకటేస్వర్లు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పండించిన పంటను, ఖర్చు చేసిన మొత్తం వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుని భార్య కుమారులు తమ కుటుంబ పరిస్థితిని వివరించారు. కుమారుడు ఇంజనీర్ 4వ సంవత్సరం చదువుతున్నాడని తెలిపారు. ఈ కారణంగా రెండు సంవత్సరాలనుండి కాలేజీ పీజ్ చెల్లిచడం లేదని సబ్ కలెక్టర్‌కు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ పోషణ కూడా కష్ట తరంగా ఉందని తెలిపారు. అనంతరం అప్పు ఇచ్చిన వారితో కూడా మాట్లాడరు. డబ్బులు పోయినందుకు బాధగా లేదని తమ బంధువు లేకపోవడం చాలా బాధాకారంగా ఉందని కన్నీరు పెట్టుకున్నారు. త్వరలోనే తమ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.పై స్థాయి అధికారులకు నివేదిక పంపడం జరిగితుందని తెలిపారు.ఈ కార్యక్రమం అయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఏ ఓ నీరజా, ఆర్ ఐ ముకుంద హరి, వీఆర్ ఓ వెంకట లక్ష్మీ, రమ్య బాధిత కుటుంబ సభ్యులు వున్నారు.

గృహనిర్మాణాలకు ప్రభుత్వసాయం

(మొదటిపేజీ తరువాయి)

నుంచి 23వ తేదీ వరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ ఎమెనిటీస్ సెక్రటరీలు అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుని ఇంటిని తనిఖీ చేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇంటి యొక్క ఫోటోను క్యాప్చర్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ, వార్డు ఎమెనిటీస్ సహాయకులు, ఎంపిడీవోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ విషయై ప్రజాప్రతినిధులకు తెలియచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మే నెలాఖరు నాటికి జిల్లాలో లక్ష్యం మేరకు 8,839 గృహాలు పూర్తి చేయాలని, ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లక్ష్యం మేరకు ఇళ్ళ నిర్మాణాలు పూర్తీ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 15న మూడవ శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఒక్కొక్క నెల ఒక్కొక్క అంశంతో ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఇందులో భాగంగా ఈనెల ప్లాస్టిక్ వాడకం తగ్గించే పద్ధతులపై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. అదే సమయంలో క్లాత్ సంచులు, జూట్ బ్యాగ్‌ల వినియోగం పెరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అన్నీ వర్గాల ప్రజలను భాగస్వాములు చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత, స్థిరమైన పద్ధతుల పాటింపు అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంస్థాగత నిర్మాణం, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణలు ఇచ్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐ జి ఓ టి కర్మయోగి వెబ్ పోర్టల్ కు రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానమైందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో సిఎఫ్ఎంఎస్ఐడి ఉన్న ప్రతి ఉద్యోగికి శిక్షణ ఇవ్వడమే దీని ప్రధాన ఉద్దేశ్యమని, ప్రతి ఉద్యోగి ఈ ప్రక్రియ ద్వారా విధిగా శిక్షణ పొందాల్సి ఉంటుందన్నారు. హార్ట్ ఇన్ గవర్నెన్స్, కోడ్ ఆఫ్ కాండాక్ట్ ఫర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్, ఓరియంటేషన్ మాడ్యూల్ ఆన్ మిషన్ లైఫ్ అనే మూడు డిజిటల్ శిక్షణలనే ఉద్యోగి పనితీరును ప్రామాణికంగా చేసుకుంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వహించినంతకాలం ఈ మూడు శిక్షణల ఆధారంగానే సంస్థాగత నిర్మాణం జరుగుతుందన్నారు. ఒక్కొక్క శిక్షణ కేవలం 18 నిమిషాలు మాత్రమే ఉంటుందని చెప్పారు. శిక్షణ తదుపరి ఆన్ లైన్ లో వచ్చే ప్రశ్నావళికి సరైన సమాధానాలు ఇవ్వాల్సి ఉందన్నారు. ఉద్యోగుల నైపుణ్యాలకు మెరుగులు పెట్టడానికే 856 శిక్షణ కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఉద్యోగులంతా సద్వినియోగం చేసుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో శిక్షణలు ఇవ్వాల్సి ఉందన్నారు. సమీకృత ఆన్ లైన్ డిజిటల్ శిక్షణలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జడ్పీ సిఈఓ చిరంజీవి, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖాదికారి శ్రీనివాస రావు, డిపిఓ వెంకటనాయుడు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, సిపిఓ వేంకటేశ్వర రావు, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాస రావు, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమీషనర్లు, డిఎల్.డి.ఓ లు పాల్గొన్నారు.

కబ్జాల్లో ఫుట్‌పాత్‌లు..

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల దాటికి కొంతమంది ప్రాణాలు పోగా మరి కొంతమంది గాయాలతో మృతితో పోరాడుతూ ఉన్నారు. అధికారులు తూతూ మంత్రంగా హెచ్చరికలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారే కానీ పూర్తిస్థాయిలో ఆక్రమణలు తొలగించటం లేదు. తాజాగా గురువారం ఓ మహిళ లారీ కిందపడి ఘటన స్థలంలోని మృతి చెందటం జిల్లా కేంద్రంలో పరిస్థితి అధికారుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నాయి.

- అనునిత్యం ట్రాఫిక్ రద్దీతో కనిపించే బాపట్ల జిల్లా కేంద్రంలో పాదాచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్ పాత్‌లు వ్యాపార కేంద్రాలుగా దర్శనమిస్తున్నాయి. అనేక వ్యాపార సముదాయాలకు అడ్డాగా మారి కబ్జా కోరల్లో చిక్కుకుపోయాయి. ప్రజలు నడవడానికి కూడా వీలు లేనంతగా మారిపోయాయి. అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తుండడంతో ఫుట్‌పాత్‌పై మీద వ్యాపారం చేసుకునే వారికి అడ్డు అదుపు లేకుండా పోయింది. ప్రజాసౌకర్యార్థం కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఫుట్ పాత్‌లు చిరువ్యాపారులకు కేంద్రంగా మారడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- జిల్లా కేంద్రంలో పరిస్థితి ఇది

బాపట్ల జిల్లా కేంద్రంలో ప్రధానంగా రథం బజార్ సెంటర్, కొత్త బస్టాండ్ నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఫుట్‌పాత్‌లు పూర్తిగా ఆక్రమణ రోడ్డుపైనే వ్యాపారాలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. మరోవైపు గడియార స్తంభం సెంటర్ సూర్యలంక రోడ్డు వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్ ను కబ్జాచేసి కొంతమంది వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. అసలే రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారుల్లో నడక దారిన వెళ్లే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. ఫుట్‌పాత్‌లపై వ్యాపారా సామాగ్రి పెట్టడం, పలుచోట్ల రేకులతో షాపులు ఏర్పాటు చేసుకోవడం మరి కొన్ని ప్రాంతాల్లో దుకాణాలు ఉండడంతో నడకదారిన వచ్చేవారు రోడ్డు మీద నుండే నడవాల్సి వస్తుంది. రయ్యిమని దూసుకొచ్చే వాహనాల పక్కన భయపడుతూ నడక సాగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకునే వాళ్ళు లేకపోవడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. జిల్లా కేంద్రంలో ఉన్న హోటల్స్ కు పార్కింగ్ లేకపోవడంతో రోడ్డుపైనే వాహనాలు నిలిపి గంటలకొద్దీ ఉండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతుంది. పలుచోట్ల నడిచేవారికి దారి లేకుండా చేస్తున్న వారికే అధికారులు వత్తాసు పలుకుతుండడంతో పదాచారులకు తిప్పలు తప్పడం లేదు.

- తూతూ మంత్రంగా అధికారుల స్పందన..

బాపట్ల మున్సిపల్ అధికారులు వారి ఉనికి కోసం ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే తూతు మంత్రంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్భాటం చేసి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు హెచ్చరించిన రోజు మాత్రమే ఫుట్‌పాత్‌లె ఖాళీగా దర్శనమిస్తున్న తరువాతే రోజు యధావిధిగా ఆక్రమణలకు గురవుతున్నాయి. బాపట్ల పట్టణ ప్రణాళిక అధికారులు ఫుట్ పాతులపై ఆక్రమణ చేస్తున్న వారిని మాటలు చెప్పి వదిలేస్తున్నారే గాని పూర్తిస్థాయిలో ఆక్రమణలు తొలగించిన దాఖలాలు కనిపించడం లేదు.ఇప్పటికైన మున్సిపల్ అధికారులు పోలీస్ శాఖ సంయుక్తంగా బాపట్ల జిల్లా కేంద్రంలో ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పు:ర ప్రజలు కోరుతున్నారు.

'పది' పరీక్షల్లో మాస్ కాపీయింగ్ నివారణకు చర్యలు చేపట్టండి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర - కనిగిరి: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 17న జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా తగు భద్రతా చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గురువారం కనిగిరి ఎంఈఓకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ప్రైవేట్ స్కూళ్ళ యాజమాన్య కోరల్లో చిక్కుకొని ఉందన్నారు. గత పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఎగ్జామ్ సెంటర్ల నిర్వాహకుల సహాయంతో మాస్ కాపీయింగ్‌కు పాల్పడినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో అటువంటి వారిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎగ్జామ్ సెంటర్స్ వద్ద భద్రత ఏర్పాట్లను కట్టుదిట్టం చేయాలని అలాగే ఎండలు ఎక్కువగా ఉన్న సందర్భంగా విద్యార్థులకు తాగునీరు, ఫ్యాన్ల సౌకర్యాన్ని కల్పించాలన్నారు. సానుకూలంగా స్పందించిన ఎంఈఓ నారాయణ కనిగిరిలో 8 ఎగ్జామ్స్ సెంటర్స్ ఉన్నాయన్నారు. ఎగ్జామ్స్ సెంటర్స్ వద్ద ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా తగిన భద్రత ఏర్పాటు చేస్తానన్నారు. అలాగే విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి గూడూరి సురేష్, ప్రవీణ్, భాషీర్, వంశీ పాల్గొనడం జరిగింది.

రాష్ట్ర స్థాయి ఎడ్ల బండ లాగుడు పోటీలను ప్రారంభించిన కామూరి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తిమ్మారెడ్డి పల్లె గ్రామం వద్ద ఉన్న కొండపైన వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా రాష్ట్ర స్థాయి బండ లాగుడు పోటీలను గురువారం ప్రారంభించారు. పోటీలను గిద్దలూరు నియోజకవర్గ వైసిపి నాయకులు, అన్నదాత, మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణా రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర స్థాయి బండ లాగుడు పోటీలో గెలుపొందిన ఎడ్ల జతలకు వరుసగా 5 బహుమతులను 40,000, 30,000, 20,000, 15,000, 10,000 నగదు బహుమతులను కామూరి రమణా రెడ్డి తన సొంత నిధుల నుండి అందిస్తున్న విషయం తెలిసిందే.

పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-కొండపి : గ్రామాల్లో పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలని కొండపి ఎంపీడీవో రామాంజనేయులు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామాంజనేయులు గురువారం మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర మీద సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవిలో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ఆలోచన మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర విషయంలో ప్రతి ఒక్క కార్యదర్శి సరైన పురోగతి సాధించాలన్నారు.

విద్యార్థులకు పరీక్షా స్టేషనరీ పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు మండలం క్రిష్ణం శెట్టిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ మరియు ఉపాధ్యాయులు షేక్ ఖాసింవలి, మంజు రేఖలు పరీక్ష స్టేషనరీ పంపిణీ చేసింది. పరీక్ష అట్టలతో పాటు పెన్సిల్లు పెన్నులు విద్యార్థులకు అందించారు. విద్యార్థులు ఆందోళనకు గురికాకుండా మానసిక ప్రశాంతతతో పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు సంధ్యాల ఖాసిం వలి విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ఎస్.కె కాసిం వలి ఉపాధ్యాయురాలు మంజురేఖ పాల్గొన్నారు.

బాలికల వసతి గృహం భవన నిర్మాణ పనులను యారవ పరిశీలన

విశాలాంధ్ర-పామూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి బాలికల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ వసతి గృహమును మంజూరు చేయించారు. వసతి గృహం భవన నిర్మాణమునకు పాత ప్రభుత్వ ఆసుపత్రిని ఎంపిక చేసి నిధులు మంజూరు చేయించారు. భవన నిర్మాణ పనులు వేగముగా జరుగుతున్నాయి. గురువారం టిడిపి నేత యారవ శ్రీనివాసులు బాలికల వసతి గృహం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు యస్. కె రసూల్, తెలుగుదేశం పార్టీ నాయకులు పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, శేషం మోషే తదితరులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్టు యూనియన్ ప్రకాశం జిల్లా నూతన కమిటీ సమావేశం ఒంగోలు ఎంసీపీ భవనంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఉబ్బా అశోక్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా సి. హెచ్ అశోక్,డి. శైలజ,ఎస్కే హుమాయున్ భాష, ప్రధాన కార్యదర్శిగా సూడిదేల ప్రతాప్ రెడ్డి, కార్యదర్శిగా గద్దం మారుతి, సహాయ కార్యదర్శి మద్దిరాల సాంబశివరావు,సహాయ కార్యదర్శిగా మండ శ్రీనివాసరావు, కోశాధికారిగా కంచర్ల శివ, గౌరవ సలహాదారులు మేకపాటి మాల్యాద్రి, కార్యవర్గ సభ్యులు ఎస్.కే కాలేశావలి వలి, పి. శేషు, బొద్దు శ్రీనివాసరావు, కోరుకొండ సుబ్బారావు, బచ్చు కోటేశ్వరరావు, బైరపనేని శ్రీనివాసరావు, ఈర్ల శ్రీనివాసరావు, సుబ్బయ్యలను సభ్యులుగా ప్రకటించారు. సందర్భంగా జర్నలిస్టు సమస్యల పట్ల వారి సంక్షేమం కోసం నూతన కార్యవర్గం కృషి చేయాలని అధ్యక్షులు అశోక్ బాబు వ్యవస్థాపక అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షులు. మేకపాటి మాల్యాద్రి కోరారు.

మొల్ల జీవితం..అందరికి ఆదర్శనీయం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని శాఖ గ్రంథాలయంలో కవయిత్రి మొల్లమాంబ 585 జయంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మొల్ల మాంబ చిత్ర పటానికి పుష్ప అలంకరణ గావించి, గ్రంథ పాలకులు ప్రసన్న కుమారి మాట్లాడుతూ తొలి కవయిత్రి మొల్ల జీవితం అందరికి ఆదర్శనీయమని, శతాబ్దాల నుంచి తెలుగు కన్నడ రాష్ట్రాలకు సన్నిహిత సంబంధాలతో మల్లె మొగ్గ లాంటి సరళమైన అందమైన పదాలతో అందరికి అర్థమయ్యేలా మొల్ల రాసిన రామాయణం ఉంటుదని, రాజుల సహకారం లేకుండా ఒక కావ్యం కూడ రాయలేని రోజుల్లోనే రామాయణం రచించి శ్రీరామునికే అంకితం ఇచ్చిన ధీర వనిత మొల్లమాంబ అన్నారు. ఈ కార్యక్రమంలో విశాంత్ర ఉపాధ్యాయులు రామిరెడ్డి. శాలివాహన సంఘ నాయకులు పారలీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూదన్ రావు పాల్గొన్నారు. కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా ఆంధ్ర ప్రభ దిన పత్రికను ఒక సంవత్సర పాటు వితరణ గావించారు. పాఠకులు పాల్గొన్నారు.

పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-రాచర్ల : విద్యార్థుల విద్యాభివృద్ధికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు డాక్టర్ మెద్రి.పిచ్చయ్య సేవలు మరువలేనివని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గుమ్మా పాండు అన్నారు. మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మెద్రి.పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసి పరీక్ష సామాగ్రిని కొనుగోలు చేసి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పాండుకు గురువారం అందజేశారు. వీటిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యడవల్లిలో 10.వ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాత పిచ్చయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పాండు మాట్లాడుతూ పిచ్చయ్య గతంలో ఈ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేశారని, ప్రతి సంవత్సరం ఈ పాఠశాలకు ఆర్థిక సహాయం చేస్తున్నారని తెలిపారు. డాక్టర్ పిచ్చయ్య మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో చదువుకొని ప్రభుత్వ ఉద్యోగం పొందాలనని, ఇదే పాఠశాలలో 10 సంవత్సరాలు హిందీ ఉపాధ్యాయునిగా పనిచేశానని, ఆ సమయంలో పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశానని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకోని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్ తెలియజేసి పరీక్షల్లో పాటించవలసిన మెలకువలు తెలిపారు. పాఠశాల సిబ్బంది పాల్గొని పిచ్చయ్యను అభినందించగా విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

ప్రాంగణ ఎంపికల్లో 25 మంది ఎస్ఎస్ఎన్ విద్యార్థులకు ఉద్యోగాలు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఎడిగ్లోబ్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్‌లో 25 మంది ఎస్ఎస్ఎన్ విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ యల్లటూరి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగం సాధించిన విద్యార్థులకు కంపెనీవారు వార్షిక వేతనం రూ.4 నుండి 5.5 లక్షలు ప్యాకేజీ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. యల్లటూరి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యను అభ్యసించిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా, డిగ్రీ మొదటి సంవత్సరం నుండే తగిన శిక్షణ ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వై సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులలో మరిన్ని కంపెనీలను కళాశాలకు ఆహ్వానించి క్యాంపస్ ప్లేస్మెంట్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ ప్రతినిధులు ఈశ్వరి, రీతు, ఆకాంక్ష, సుభాని, కాలేజీ వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై అవగాహన

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక భాగ్యనగర్‌లో గల దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర' భాగంగా గురువారం నాడు 'బ్యాన్ ఆన్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం మన ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్రమైన ముప్పు అని వివరించారు. విద్యార్థులు తమ కళాశాలలో, పరిసర ప్రాంతాల్లో మరియు స్వగృహాల్లో ప్లాస్టిక్‌ను ఉపయోగించరాదని ఆమె సూచించారు. ఈ క్రమంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, కాటన్ బ్యాగులు, కాగితపు సంచులను ఉపయోగించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర' కళాశాల అధికార్లు సి. హెచ్. శ్రీనివాసులు, మన్నే శ్రీనివాసులు, కే. వెంకటేశ్వర నాయక్, ఎం. సుధరాణి, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు సైతం ఈ అవగాహన కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ మద్దతు తెలిపారు.

కస్తూర్బా గురుకుల పాఠశాలను జీసీడీఓ హేమలత తనిఖీ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని కేజీబీవీ గురుకుల బాలికల విద్యాలయాన్ని గురువారం జిల్లా సమగ్ర శిక్షా జిసిడిఓ హేమలత సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అలాగే విద్యార్థులసౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులు బాగా చదివి మంచి ఉత్తీర్ణతతో సాధించాలని, విద్యార్థులకు ఆమె తెలియజేశారు. హాస్టల్‌కి సంబంధించి సరుకులు, కూరగాయలు, అరటి పండ్లు పాలు తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గురుకుల విద్యాలయ ప్రిన్సిపల్ ఎల్. అనూష మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత సామరస్యం పాటిస్తూ 'హోలీ' జరుపుకోవాలి

ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ప్రజలందరికీ ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించకుండా ఇబ్బంది కలిగించకుండా పండుగ జరుపుకోవాలన్నారు. సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. జిల్లాలోని ముఖ్యమైన పట్టణాలు, ప్రదేశాలు, కాలనీలు, రహదారులపై సిసికెమెరాలు ఉండటంతో పాటు డ్రోన్ కెమెరాల నిఘా ఉన్నదని, వాహనాల తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని ఎస్పీ తెలిపినారు. ఎవరైనా కించపరిచేలా లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం లేదా ఏవేని సమస్యలకు కారణమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి పండుగ పర్వదినాల సందర్భంగా ముఖ్యంగా యువత ఆదర్శంగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనాలపై వేగంగా మరియు సైలెన్సర్లు తొలగించి పెద్ద శబ్దాలు చేసుకుంటూ వెళ్లరాదన్నారు. ఎదుటివారిని ఇబ్బంది కలిగించవద్దని, మహిళల పట్ల మర్యాదగా ఉండాలని తెలిపారు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేధింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

వృద్ధుడిని ఆశ్రమానికి తరలింపు

విశాలాంధ్ర-కురిచేడు : నరసరావుపేట లింగంగుంట కాలనీ రామాలయము సమీపములో గత కొద్ది రోజులుగా ఒక వృద్ధుడు దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. వృద్ధుడి పరిస్థితి గమనించిన కలెక్టర్ ఆఫీసులో వర్క్ చేస్తున్న నారాయణస్వామి అతని దీనస్థితిని చూసి కురిచేడు మండలంలో ఉన్న శ్రీ కరుణ వృద్ధాశ్రమం డైరెక్టర్‌కు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన కాశయ్య నరసరావుపేట వెళ్లి ఆ వ్యక్తిని శుభ్రపరిచి వివరాలు అడిగి తెలుసుకొనగా వృద్ధుని పేరు వెంకయ్యని గ్రామం అప్పాపురం అని నాకు ఎవరూ లేరని వృద్ధుడు తెలిపారు. అతనిని ఆశ్రమ డైరెక్టర్ ఆశ్రమంలో చేర్చుకున్నాడు. ఎవరికైనా వయసులో ఉన్న సమయంలో ఎవరి సహాయము చేయకపోయినా ముసలితనం వచ్చాక తప్పనిసరిగా తోటి మనిషి అవసరం ఎంతైనా ఉందని ఆదరణ లేని ఎలాంటి ఎవరికైనా నా ఆశ్రమంలో నీడ కల్పించి భోజనం పెడతానని ఈ సందర్భంగా ఆశ్రమ డైరెక్టర్ కాశయ్య తెలిపారు.

గృహ నిర్మాణానికి రూ.50 వేల సాయం

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలో నూతనంగా గృహ నిర్మాణ పథకం తరపున ఇల్లు నిర్మించుకోనున్న వెనుకబడిన ఎస్సీ ఎస్టీ బీసీ కులాల లబ్ధిదారుల మొత్తం 358 మంది లబ్ధిదారులు ఉన్నారని మండల గృహ నిర్మాణ శాఖ అధికారి మనోహర్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. వీరందరికీ అదనంగా మరో కొంత నగదు ప్రభుత్వం అందజేయనున్నది అందులో ఎస్సీ సామాజిక వర్గములో 199 మందికి ఒక్కొక్కరికి 50వేల రూపాయలు ఎస్టీ సామాజిక వర్గములో 52 మందికి ఒక్కొక్కరికి 75 వేల రూపాయలు బీసీ సామాజిక వర్గం 107 మందికి లబ్ధిదారులకు ఒక్కొక్కరికి అదనంగా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందనుంత ఉన్నదని మండల గృహ నిర్మాణ ఏఈ మనోహర్ పత్రిక ప్రకటన తర్వాత తెలియజేశారు.

రైతు సేవా కేంద్రాల ద్వారా కందుల కొనుగోలు

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పడమర వీరాయపాలెం కురిచేడు వన్ రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి ఏ.మధుబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఖరీఫ్ 2024 సంవత్సరంలో కంది పంట వేసి ఈ పంట నమోదు చేసుకున్న రైతులు కంది కొనుగోలు కేంద్రాల యందు కొనుగోలు చేయడం జరుగుతుందని మీయొక్క రైతు సేవ కేంద్రం యందు కంది పంట వేసిన రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ మీ రైతు సేవ కేంద్రాల యందు ప్రారంభమైందని కావున కంది పంట రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన కంది పంట కొనుగోలు కేంద్రాల యందు కనీసం మద్దతు అమ్ముకోవడంలో సహాయపడుతుందని అని అన్నారు.

ఉన్నత ఆదర్శాలకు నిదర్శనం జడ శ్రీనివాసులు

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలోని మారుమూల పల్లె నుండి ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయం వరకు విశ్రాంత డిఆర్డిఓ ఉన్నతాధికారి కావడం వరకు జడ శ్రీనివాసులు చేసిన ప్రయాణం ఎందరికో ఆదర్శనీయమని విద్యావంతుల వేదిక ప్రతినిధి, సామాజికవేత్త సోము రంగారెడ్డి అన్నారు. ఢిల్లీలోని నేషనల్ టెక్నికల్ రీసెర్చ్ విభాగ ఉన్నతాధికారిగా పనిచేసిన జడ శ్రీనివాసులు జయంతి కార్యక్రమం జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు శ్రీనగర్ కాలనీలోని డాక్టర్ మల్లవరపు రాజేశ్వరరావు భవన్లో నిర్వహించారు. తొలుత పాల్గొన్న వారందరూ శ్రీనివాసులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభకు జానుడి సాహితీ సంస్థ డైరెక్టర్ డాక్టర్ నూక తోటి రవికుమార్ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ అప్పట్లో ప్రకాశం జిల్లాలోని మారుమూల పల్లె తిమ్మారెడ్డి పాలెంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన శ్రీనివాసులు చుట్టూ కూలి నాలి చేసుకొని బ్రతికేవారికంటే భిన్నంగా ఎదగాలని భావించి పట్టుదలతో ఉన్నత చదువులు చదివారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆదే రామ సుబ్బారావు, అట్లూరి రాఘవులు, అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ప్రతినిధులు దారా మోహన్ రావు, అప్పిశెట్టి బ్రహ్మయ్య, నోసిన వెంకటేశ్వర్లు, శ్రీనిధి ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వాయల విజయరత్నం పాల్గొన్నారు.

దివ్యాంగులకు విద్య, ఉపాధి ఆధారిత ప్రోత్సహకాలపై ప్రశ్నించిన 'మాగుంట'

విశాలాంధ్ర-ఒంగోలు :

దేశం, ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి విద్య – ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాలు అందించుటకు ప్రభుత్వం గత 5 సంవత్సరాలనుండి అమలుచేయుచున్న పథకాలు, లబ్ధిదారులు, కేటాయించి వాడిన నిధులు అవగాహన పెంపు కార్యక్రమాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ సహాయ మంత్రి బి.యల్. వెర్మ సమాధానమిస్తూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం 19-04-2017 నుండి 'రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిస్ ఎబిలిటీస్ ఆక్ట్ 2016' చట్టాన్ని అమలుచేయుచున్నదని, దివ్యాంగుల వైకల్యాలు 7 నుండి 21కి పెంచబడ్డాయని, ప్రభుత్వ ఉద్యోగాలలో 4 శాతం, ప్రభుత్వ ఉన్నత విద్యాలయాలలో 5 శాతం, పేదరిక నిర్మూలన శాతం అభివృద్ధి పథకాలలో 5 శాతం రిజర్వేషన్లు కల్పించబడ్డాయని తెలిపారు. వికలాంగుల ఉపకరణం రాష్ట్రాల అంశమైనా, కేంద్రం దీనదయాల్ దివ్యాంజన్ రిహబిలిటేషన్ స్కీం క్రింద గత 5 సంవత్సరాలలో ప్రకాశం జిల్లాలో 3,157 మందికి రూ.1560 లక్షలు ఇవ్వగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 24,948 మందికి రూ.10,786 లక్షలు ఇవ్వబడ్డాయని, స్కాలర్ షిప్ స్కీం క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5,867 మందికి రూ.22.12 కోట్లు ఇవ్వబడగా, నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ స్కిల్ డెవలప్మెంట్ పథకం క్రింద రాష్ట్రంలో 1.42 కోట్ల మందికి రూ.157 కోట్లు ప్రకాశం జిల్లాలో 5,340 మందికి రూ. 4166 లక్షలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఆదరణ-3తో పనిముట్లు

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఆదరణ-3 పథకం ద్వారా అర్హత ఉన్న కుల వృత్తిదారులకు స్వయం ఉపాధికి ప్రభుత్వం పనిముట్లు అందజేస్తుందని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు.గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి అధ్యక్షతన వివిధ కుల వృత్తి సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా గతంలో ఆదరణ-2 పథకం కింద పొందిన వివిధ రకాల పనిముట్లు,వాటి నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు.ప్రస్తుతం అవసరమైన పనిముట్లు వాటి నాణ్యత,కంపెనీ వివరాలు గురించి చర్చించి వారి నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాజర్ ఖాన్, కుల వృత్తి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా తిరుపతమ్మ తిరునాళ్లు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఆరేపల్లి పంచాయితీ ఊసావారిపాలెంలో వేంచేసి ఉన్న గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం తిరునాళ్లు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.ఉదయాన్నే భక్తులు అమ్మవారికి పొంగళ్ళు,పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.మధ్యాహ్నం నుండి గ్రామంలో ఏర్పాటు చేసిన కనక తప్పట్ల కళాకారుల విన్యాసాలు గ్రామస్తులను అలరించాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ధర్మకర్త మొగలి పువ్వు వీరాస్వామి పటిష్ట ఏర్పాట్లను చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై టీ.అనిల్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు.

స్వర్ణ పుష్పాలతో అర్చన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల గడియార స్తంభం కూడలి వద్ద ఉన్న వేదవల్లి కనకవల్లి సమేత శ్రీవీరరాఘవ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా స్వామి వారికి స్వర్ణ పుష్పాలతో విశేష పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు దిట్టకవి వాసుదేవ సంపత్ కుమారాచార్యులు భక్తి శ్రద్ధలతో స్వామి వారి విశేష పూజలు నిర్వహించారు.దేవాలయ ప్రాంగణంలో ఎదురు కోల కార్యక్రమం నిర్వహించారు.రథోత్సవంలో దేవేరులను పురవీధుల్లో ఊరేగించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఆలయ ఈఓ కృపారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాలలో రికార్డుల తనిఖీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రభుత్వ పాఠశాలల రికార్డుల నిర్వహణ పక్కగా ఉండాలని నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారులు ఆర్.శోభా చంద్,జి.శేషు గోపాలం అన్నారు.వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం మండలంలోని కొత్తపాలెం పంచాయతీ నక్షత్రనగర్,శారద నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలను వారు సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని రికార్డులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహణ రిజిస్టర్‌లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని చెప్పారు.వార్షిక తనిఖీకి మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంసిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం రైతులకు మేలు

విశాలాంధ్ర - పర్చూరు : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో ఎత్తిపోతల పథకాలకు మహర్దశ పట్టనుంది.1987లో ఆంధ్రప్రదేశ్ అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సాగర్,కృష్ణానది ఆయకట్టులో లేని గ్రామీణప్రాంత రైతుల వ్యవసాయ సాగుకొరకు తెలుగు గ్రామీణ క్రాంతి పథకం రూపొందించి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రూపొందించి కార్యాచరణ చేపట్టారు.అందులో భాగంగా పర్చూరు వాగుపై పర్చూరు రైతుల కొరకు 800 ఎకరాల ఆయకట్టుతో వేంకటేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, 400 ఎకరాల ఆయకట్టుతో బొడ వాడ రైతుల కోసం నివేదిత లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లను అప్పటి శాసన సభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేసి ఆ తరువాత విని యోగంలో తీసుకు వచ్చారు. నివేదితా స్కీం ఐదు గ్రామాల రైతులను ఆదుకుంటూ ఉన్నది.పర్చూరు స్కీము లక్షలు ఖర్చు చేసి ఉపయోగంలోకి తీసుకురావడం ఆ తర్వాత ప్రభుత్వాలు మారడం నిరుపయోగంలోకి పోవడం జరుగుతూ ఉంది.ఏనాడూ రైతులకు ఉపయోగపడింది లేదు. ప్రస్తుతం అడవిని తలపిస్తున్నది.లక్షల విలువ చేసే ఇంజన్లు దొంగలు అపహరించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో వీటిని ఉపయోగంలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా గురువారం రిటైర్డ్ ఇంజనీరు సత్యనారాయణ ఆధ్వర్యంలో స్కీంలను పరిశీలించి అంచనాలను రూపొంది స్తున్నారు. వారితో పాటు టీడీపీ నాయకులు షేక్ షంషుద్దీన్,ఆకుల శ్రీనివాసరావు, బుల్లిబాబు,గడ్డిపాటి శ్రీనివాసరావు, రైతులు తులసి శంకర్,వెలగా శ్రీనివాసరావు,కోట మధు,తులసి సాంబయ్య,ఆచంట సుబ్బారావు,శిరిగిరి నాగేశ్వరరావు, శృంగవరపు కోటేశ్వరరావు,ఏలూరి కార్యాలయ సిబ్బంది మహేష్,నాని పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వామిత్వ సర్వే

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాలలో స్వామిత్వ సర్వేతో పలు ప్రయోజనాలు ఉన్నాయని డివిజనల్ పంచాయతీ అధికారి కేజీవి శ్రీనివాసన్ అన్నారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రేపల్లె డివిజన్ పరిధిలోని మండల పంచాయతీ అధికారులు, కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మెరుగైన సాంకేతికతో కూడిన సర్వే,మ్యాపింగ్ కోసం ఏర్పాటుచేసిన పథకమే స్వామిత్వ అన్నారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం సామాజిక,ఆర్థిక,సాధికారతను, స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి తద్వారా ఖచ్చితమైన భూ రికార్డులను అందించడం ద్వారా గ్రామాల్లో ఆస్తి వివాదాలు లేకుండా చేయటానికి,గ్రామీణ ప్రాంతాల్లోని పౌరులకు ఆస్తి హక్కుల గురించి తెలియజేయడం కోసం కేంద్ర ప్రభుత్వం 2020 ఏప్రిల్ 24న భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ఆస్తి సర్వే కార్యక్రమమే స్వామిత్వ అన్నారు.ఈ కార్యక్రమానికి రేపల్లె డివిజన్లోని ప్రజలు అధికారులకు సహకరించి తద్వారా తమ భూ రికార్డులను సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే వి.దుర్గారావు,మండల పంచాయతీ అధికారులు నిజాంపట్నం మాకినేని రవిశంకర్,రేపల్లె వివిడిప్రసాద్ బాబు, భట్టిప్రోలు కోటేశ్వరరావు,వేమూరు శేఖర్,కొల్లూరు సునీత,కార్యదర్శులు పాల్గొన్నారు.

భక్తులకు అండ..సింగరకొండ...

నేడు సింగరకొండ 70వ వార్షిక తిరునాళ్ల మహోత్సవం

విశాలాంధ్ర - అద్దంకి : సింగరకొండ క్షేత్రం భక్తులకు కొంగు బంగారంగా విరాజిల్లుతోంది.భక్తులు కోరిన కోర్కెలు నెరవేరుతుండడంతో రెండు తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు లక్ష్మీనరసింహ స్వామి, ప్రసన్నాంజనేయ స్వాములను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటుంటారు. సింగరకొండలోని ఆంజనేయస్వామి ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది.రెండు తెలుగు రాష్ట్రాలలో దక్షిణ ముఖంగా ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం ఇదొక్కటి మాత్రమే ఉంది.ప్రతి ఏటా పాల్గొన్న శుద్ధ త్రయోదశి నుంచి పౌర్ణమి వరకు మూడు రోజులపాటు తిరునాళ్ల ఉత్సవాలు జరుగుతాయి.శుక్రవారం సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయ స్వామి 70వ వార్షిక తిరుణాల ఉత్సవాలు జరగనున్నాయి. తిరుణాల ఉత్సవాలకు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ తిమ్మానాయుడు అన్ని ఏర్పాట్లు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు,తాగునీటి వసతి,చిన్నపిల్లలకు పాలు,వృద్ధులు,వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు ఈవో తిమ్మానాయుడు తెలిపారు. పలు శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించి చేపట్టవలసిన సౌకర్యాలను కల్పిస్తున్నారు.ఆర్టీసీ వారు 35 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.పలు సామాజిక సత్రాల యందు అన్నదానాలను ఏర్పాటు చేస్తున్నారు.తిరుణాల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నారు.తిరునాళ్లకు అద్దంకి నుంచి మూడు విద్యుత్ ప్రభలు,సింగరకొండపాలెం నుంచి రెండు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేస్తున్నారు. కొండపైన ఉన్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లు,ఉచిత అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కోటిరెడ్డి తెలిపారు.తిరునాళ్ల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నిరుపేద కుటుంబానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి చేదోడుగా నిలిచామని ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు మద్దిబోయిన గోపి అన్నారు.బాపట్ల పట్టణం త్రవ్వగలవ రోడ్డు మహాలక్ష్మి చెట్టు వద్ద నివసిస్తున్న అల్లూరు పూర్ణ రాడ్ బెండింగ్ కార్మికుడిగా పనిచేస్తూ అనారోగ్య కారణంతో మృతి చెందడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు గురువారం నిరు పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరా వు అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి,ట్రెజరర్ జోగి సువర్ణరా జు,సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు,పులిపాటి రాజు, కోటేశ్వరరావు,షేక్ సుభాని తదితరులున్నారు.

వైభవంగా సాగర హారతి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఫాల్గుణ మాస పౌర్ణమి సందర్భంగా చీరాల మండలం వాడరేవు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో సామూహిక సాగర హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వినుకొండ నుండి విచ్చేసిన ఆర్ఎస్ఎస్ విభాగ సంపర్క ప్రముఖ్ కృష్ణ మోహన్ సత్సంగం చేశారు.స్ఫటిక శివలింగానికి అభిషేకం చేసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అధిక సంఖ్యలో హాజరైన హిందూ బంధువులు సాగర హారతి నిర్వహించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో తాడివలస దేవరాజు,కారంచేటి నగేష్ కుమార్, బందారు జ్వాలా నరసింహం,అమర్నాథ్,వెంకటేష్, శ్రీనివాస్,మహేష్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలకు సబ్సిడీ విడుదల

విశాలాంధ్ర-కురిచేడు : వ్యవసాయ యాంత్రీకరణ క్రింద వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీ క్రింద కురిచేడు మండలానికి రూ 44 61 లక్షల సబ్సిడీ విడుదల చేసినట్లు వ్యవసాయ అధికారి ఏ మధుబాబు తెలియజేశారు. మండలానికి 29 మందికి మాత్రమే అవకాశం కల్పించడం జరిగిందని 13 ట్రాక్టర్ల సామాన్లు 16 మందికి మందు పంపులకు అవకాశం ఉందని తెలిపారు.

ప్రశాంతంగా హోలీ జరుపుకోవాలి

☞ రణగొణ ధ్వనులను సృష్టిస్తూ నడిపితే ఉపేక్షించం
☞ అవాంఛనీయ ఘటనలను ప్రేరేపిస్తే కఠిన చర్యలు
☞ బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా ప్రజలకు సూచించారు.శుక్రవారం జరగ బోయే హోలీ పండుగను పురస్కరించుకొని గురువారం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎక్కడ ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిఘా కోసం డ్రోన్‌లను వినియో గిస్తున్నా మన్నారు.ప్రధాన కూడళ్ళు,ముఖ్యమైన ప్రదేశాలలో, దేవాలయాల వద్ద మసీదుల వద్ద పోలీస్ పికెట్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.రణగొణ ధ్వనులు సృష్టిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించే వాహన చోదకులను ఉపేక్షించ బోమని హెచ్చరించారు.అవాంఛనీయ ఘటనలను ప్రేరేపించే విధంగా వ్యవహరించిన,ఇతరులను రెచ్చగొట్టే విధంగా,మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యాఖ్యలు చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాపై నిఘా ఉంచామని తెలిపారు.అసంబద్ధ వదంతులను వ్యాపింప చేస్తే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. బాటసారులకు,వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా వారిపై రంగులు పడకుండా వ్యవహ రించాలన్నారు.ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ సూచించా రు.ఏదైనా అవాంఛనీయ ఘటన చోటు చేసుకున్న, అత్యవసరంగా పోలీస్ సహాయం కావలసి ఉన్న వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు డయల్ 100/112లకు (లేదా) స్థానిక పోలీసులకు కాల్ చేసి సమాచారం అందించాల న్నారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.

స్వామిత్వపై శిక్షణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండల పరిషత్ కార్యాలయ సమావేశపు మందిరంలో జిల్లాలోని చీరాల డివిజనల్ స్థాయి స్వామిత్వ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి కెయల్ ప్రభాకరరావు హాజరయ్యారు.స్వామిత్వ శిక్షణ గురించి టీమ్ సభ్యులలో అవగాహన కల్పించా రు.ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న చీరాల డివిజనల్ పంచాయతీ అధికారి బి.శివన్నారాయణ, ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ ఇనిస్పెక్టర్ సుబ్బారావు,చీరాల మండల పరిషత్ విస్తరణ అధికారి ఎ.రామకృష్ణలు స్వామిత్వలో చేయవలసిన టెక్నికల్ అంశాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.ప్రతి మండలానికి ముగ్గురు పంచాయతీ సెక్రటరీలు ముగ్గురు డిజిటల్ అసిస్టెంట్లు, నలుగురు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో కూడిన టీమ్‌ను తయారు చేసి ట్రైనింగ్ ప్రోగ్రాంలో శిక్షణను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.శివ సుబ్రమణ్యం, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ సహాయకులు, ఇంజినీరింగ్ సహాయకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యం గొలుసు దుకాణాలపై ఉక్కుపాదం మోపాలి

ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ విజయ

విశాలాంధ్ర - వేమూరు : మద్యం గొలుసు దుకాణాలు,అక్రమ మద్యం వ్యాపారాలపై అధికారులు ఉక్కుపాదం మోపాలని ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయ తెలియజేశారు.గురువారం వేమూరులో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు అందజేశారు.వేమూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు వివరాలు,దర్యాప్తు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మద్యం గొలుసు దుకాణాలు, అక్రమ మద్యం అమ్మకాలపై దృష్టి సారించి అక్రమ మద్యం అమ్మకాలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్సైజ్ సీఐ ఏ.రవి,ఎస్సై జె.శ్రీరామ శ్రీకాంత్,సిబ్బంది ఉన్నారు.

బ్రహ్మం కుటుంబానికి ఆలపాటి పరామర్శ

విశాలాంధ్ర - వేమూరు : ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన కోగంటి రామబ్రహ్మం (ఇంజనీర్ బ్రహ్మం) కుటుంబ సభ్యులను మాజీ మంత్రి,కృష్ణా,గుంటూరు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పరామర్శించారు. గురువారం వేమూరులో వారి కుటుంబాన్ని సందర్శించి బ్రహ్మం మృతి పట్ల తన సంతాపాన్ని వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఇంజనీర్ బ్రహ్మం విజీటీఎం అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌లో ఇంజనీర్‌గా పని చేస్తూ సేవలు అందించారు. ఆలపాటితో పాటు వేమూరు మార్కెట్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ్‌బాబు,సీనియర్ తెలుగుదేశంపార్టీ నాయకులు తుమ్మల బ్రహ్మం,కోగంటి శీను బాబు తదితరులు ఉన్నారు.

పన్నుల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో పుర పరిపాలన శాఖ ప్రాంతీయ సంచాలకులు గుంటూరు రీజియన్ యస్.హరికృష్ణ,మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డితో కలిసి కమిషనర్ ఛాంబర్‌లో ఆస్తి పన్నులు,ఖాళీ స్థలం పన్నులు,నీటి కుళాయి చార్జీల వసూళ్లపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పురపాలక సంఘ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఆర్డీవో మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పన్నుల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ఇప్పటివరకు వసూళ్లు చేసిన పురోగతిపై సమీక్ష నిర్వహించారు. వసూళ్లు కావలసిన బకాయిలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించాలాన్నారు.పన్నుల వసూళ్లలో అలసత్వం వహించిన సిబ్బందిపై చర్యలకు వెనుకాడేది లేదన్నారు.ఆర్థిక సంవత్సరం మార్చి ముగిసేలోపు నూరుశాతం పన్నులు వసూలు చేయాలన్నారు.రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇనిస్పెక్టర్లు పన్నుల వసూళ్ల సిబ్బందితో సమన్వయం చేసుకొని రోజువారి సమీక్ష నిర్వహించి బకాయిదారులు నుండి పన్నులను చెల్లించే విధంగా కృషి చేయాలన్నారు.బాపట్ల పట్టణ ప్రజలు పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించాల న్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్,రెవెన్యూ ఇనిస్పెక్టర్లు డి.శివరామకృష్ణ, షేక్ ఇమామ్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - చీరాల : తమ భద్రతతో పాటు ఇతర వాహనదారుల భద్రత కూడా దృష్టిలో ఉంచుకొని ప్రతి డ్రైవర్ జాగ్రత్తలు పాటించాలని చీరాల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.రామకృష్ణారెడ్డి వాహన డ్రైవర్లకు సూచించారు. గురువారం చీరాల బైపాస్ రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహించి టార్పాలిన్‌తో కవర్ చెయ్యకుండా ఇసుక రవాణా చేస్తున్న వాహనాలపై అపరాధ రుసుం విధించారు.ఈ సందర్భంగా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఇసుక, గ్రావెల్ కంకర వంటి లూజు మెటీరియల్స్ తరలించే సమయంలో కచ్చితంగా లోడును టార్పాలిన్‌తో కప్పవలసిన అవసరం ఉందని లేని యెడల చట్టాన్ని ఉల్లంఘించిన వారవుతారన్నారు.నిబంధనలు పాటించని వారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. టార్పాలిన్ కప్పకపోవడంతో ప్రమాదాలు జరగడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని ఈ విషయంలో వాహనదారులందరూ తగిన జాగ్రత్తలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని వాహన యజమానులను కోరారు. ప్రతి డ్రైవర్ విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని టాక్స్,ఇన్సూరెన్స్,ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఫోర్స్‌లో ఉండేలా చూసుకోవాలని వాహన దారులకు ఆయన సూచించారు.ఈ తనిఖీల్లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇనిస్పెక్టర్ రవి నాయక్‌తో పాటు రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 26 మందికి మొత్తం రూ.42,12,564 ల చెక్కులను ఎరిక్షన్ బాబు అందజేశారు.

ఈ సందర్భంగా చెక్కులు అందుకున్నవారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎరిక్షన్ బాబుకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవికి తాండ్ర నామినేషన్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్ర మాజీ సైనికుల ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్ష పదవికి మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి సూరెడ్డి శివకుమార్‌లు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తాండ్ర మాట్లడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి సారి ఎన్నికల ద్వారా రాష్ట్ర స్థాయి అసోసియేషన్ ఏర్పాటు కోసం ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.మాజీ సైనికుల ఎన్నికలలో స్టేట్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా నాతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ నావల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ సూరెడ్డి శివ కుమార్‌లు పోటీ చేస్తూ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారిగా నియమింపబడిన కే.గోవిందరావుకు అందజేశారు.రాష్ట్రంలో తొలిసారి జరుగుతున్న మాజీ సైనికుల ఎన్నికలను విజయవాడలోని ఫ్రీడం ఫైటర్స్ బిల్డింగ్‌లో ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు.

రాయప్రోలుకు ఘన నివాళులు

విశాలాంధ్ర - బాపట్ల : తన అద్భుతమైన దేశభక్తి కవిత్వంతో ప్రజలను జాగ్రతం చేసిన మహాకవి రాయప్రోలు సుబ్బారావు అని పోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అన్నారు.రాయప్రోలు సుబ్బారావు 133 వ జయంతి సందర్భంగా గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పురపాలక ఉన్నత పాఠశాలలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ దేశమేగినా,ఎందు కాలిడినా,పొగడరా నీ తల్లి భూమి భారతిని అంటూ నినదించారన్నారు.తెలుగు జాతి అన్నా,తెలుగు భాష,తెలుగు సంస్కృతి అన్నా ఆయనకు వల్ల మాలిన అభిమానం.తెలుగు తల్లి అనే భావనకు ఆయనే ప్రాణం పోశారన్నారు.ఆ విధంగా బాపట్లను తెలుగు తల్లి పుట్టినిల్లుగా తీర్చిదిద్దారన్నారు. అమలిన శృంగార భావనకు ఆయన శ్రీకారం చుట్టారన్నారు.నవ్య కవిత్వ ప్రవక్తగా,అభినవ నన్నయగా ఖ్యాతి గడించారన్నారు. హెచ్ఎం రాజశ్రీ,ఉపాధ్యాయులు బుజ్జి,శ్రీదేవి,పూర్ణశంకరరావు, శ్రీనివాస్,సత్యనారాయణ,సుబ్బారావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సింగరకొండ తిరునాళ్లకు పటిష్ట భద్రత

- ☞ రెండు డ్రోన్‌లతో నిఘా..ఆలయ పరిసర ప్రాంతాలను సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- ☞ 650 మంది పోలీసులతో బందోబస్తు
- ☞ బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్లకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.గురువారం తిరునాళ్ల బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు.ఎటువంటి ఆవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తీసుకోవలసిన చర్యల గురించి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.వాహనాలను దారి మళ్లించే ప్రదేశాలను,పార్కింగ్ ప్రదేశాలను,భక్తులు దర్శనానికి వెళ్లడానికి ప్రవేశ ద్వారం నుండి ఏర్పాటు చేసిన క్యూలైన్‌లను,పోలీస్ కంట్రోల్ రూమ్‌ను, పోలీస్ అవుట్ పోస్ట్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఏమాత్రం ఆ జాగ్రత్తగా ఉన్న ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. దేవాలయ ప్రవేశ ద్వారాల వద్ద క్యూ లైన్‌లలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది తోపులాటలు జరగకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ ప్రభల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్లకు సుమారు 2.5 లక్షల నుండి 3 లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు.దానికి అనుగుణంగా మొత్తం సుమారు 650 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వారిలో 4 గురు డిఎస్పీలు 13 మంది సిఐలు 46 మంది ఎస్ఐలు ఉన్నారన్నారు. దొంగతనాలు ఇతర అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా దేవాలయం దాని పరిసర ప్రాంతాలలో మొత్తం 70 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. వాటిని పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు.బహిరంగ ప్రదేశాలలో, పార్కింగ్ ప్రదేశాలలో నిఘా కోసం 2 డ్రోన్లను వినియోగించనున్నామన్నారు.భక్తులు రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో దొంగతనాలకు పాల్పడే వారిని గుర్తించి అదుపులోకి తీసుకొనేందుకు సాధారణ దుస్తులలో పోలీసులను నియమించడం జరుగుతుందన్నారు. ప్రజలకు పార్కింగ్,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా తగిన ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ప్రజలకు సహాయం అందించేందుకు దేవాలయ ప్రాంగణంలో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పాకల విద్యార్థినిలు ఎంపిక

విశాలాంధ్ర - సింగరాయకొండ :రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల కబడ్డీ పోటీలకు సింగరాయకొండ మండల పరిధిలోని పాకల గ్రామ విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్యాం ప్రసాద్ గురువారం ఒక ప్రత్యేక సమావేశంలో తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లా కబడ్డీ సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీల ఎంపికలు ఈ నెల 9 వ తేదీన ఒంగోలులోని మినీ స్టేడియంలో జరిగాయి. ఈ సెలక్షన్స్ ప్రక్రియలో సత్తా చాటిన పాకల విద్యార్థినిల కె.నందిని, పి స్వాతి, ధనలక్ష్మి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి.హజరత్తయ్య పేర్కొన్నారు. వీరు ఈ నెల 14 నుంచి 16 వ తేదీ వరకు కడప జిల్లా పులివెందులలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనున్నారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్రా. భాస్కర రావు, కార్యదర్శి వై.పూర్ణ పూర్ణచంద్రరావు, ఎంపికైన విద్యార్థినిలను ఎస్ఎంసి సభ్యులు, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కాకినాడలో జనసేన ఆవిర్భావ వేడుకలు...

విశాలాంధ్ర-ఒంగోలు: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం కాకినాడలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ లాజిస్టిక్ కమిటీ మెంబరైన జనసేన పార్టీ జిల్లా నాయకులు ,రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ ఏర్పాట్ల పనిలో గురువారం పనులలో నిమగ్నమయ్యారు.

ఇంటి పన్నులు చెల్లించాలి

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తి పురపాలక సంఘం 2024- 25 ఆర్థిక సంవత్సరానికి గాను చెల్లించవలసిన ఇంటి పన్నులు,కుళాయి పన్నులు,ఖాళీ స్థలం పన్నులు చెల్లించుటకు రేపు అనగా శుక్రవారం హోలి పర్వదిన చీమకుర్తి పురపాలక సంఘం కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పురపాలక సంఘానికి చెల్లించవలసిన ఇంటి పన్నులు,కుళాయి పన్నులు, ఖాళీ స్థల పన్నులు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పడవలసిందిగా కోరుతున్నామని పురపాలక సంఘ కమిషనర్ వై. రామకృష్ణయ్య తెలిపారు.

భూఅక్రమాల కేసులు విచారణ వేగవంతం చేయాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : భూఅక్రమాలపై నమోదైన కేసుల విచారణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లో జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టరు . ఆర్.గోపాలకృష్ణ, అడిషనల్ ఎస్పి నాగేశ్వర రావు లతో కలిసి భూఅక్రమాలపై నమోదైన కేసుల విచారణ పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూఅక్రమాలపై నమోదైన కేసుల విచారణ వేగవంత చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కేసులకు సంబంధించి అవసరమైన డాక్యుమెంట్స్‌ను సంబంధిత రెవెన్యూ, మునిసిపల్, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సత్వరమే విచారణ అధికారులకు అందించాలని ఆదేశించారు. జిల్లా రిజిస్ట్రార్ ఏ. బాలంజనేయులు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, ఒంగోలు డిఎస్పి ఆర్.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బర్లీ పొగాకుకు ధర ఏది...?

- ◆ గణనీయంగా పడిపోయిన ధరలు
- ◆ అడుగు పొగాకుకు గతేడాది క్వింటాకు రూ.10వేలు, ఈ ఏడాది రూ.3 వేలు
- ◆ లబోదిబోమంటున్న సాగు రైతులు
- ◆ ప్రకాశం జిల్లా సంయుక్త కిసాన్ మోర్చ కన్వీనర్ చుండూరి రంగారావు డిమాండ్



విశాలాంధ్ర-ఒంగోలు : బర్లీ పొగాకు ధరలు గణనీయంగా పడిపోయా యని, గత సంవత్సరంతో పోలిస్తే సగానికి సగం తగ్గిన ధరల తో బర్లీ పొగాకు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని రెండు పర్యాయాలు భారత ప్రభుత్వ పొగాకు బోర్డు సభ్యులు, సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బర్లీ పొగాకు (బ్లాక్ బర్లీ, వైట్ బర్లీ) సాగు గణనీయంగా పెరిగిందన్నారు. ప్రస్తుతం ఈ పొగాకు సాగు బాపట్ల, గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాలలోని పలు నియోజకవర్గాలలో ప్రధానంగా సాగు అవుతుందని, రాష్ట్రంలో బర్లీ పొగాకు సాగుకు ప్రధాన కారణం ఈ పొగాకును సిగరెట్ల తయారీలో ఉపయోగించటం, గత కొన్ని సంవత్సరాలుగా వర్జీనియా ఫ్లూ క్యూరీడ్ పొగాకు ఉత్పత్తి పలుదేశాల్లో వాతావరణ మార్పుల కారణంగా తీవ్రంగా తగ్గటం ప్రధాన కారణమన్నారు. దీంతో సిగరెట్ తయారీదారులు బర్లీ పొగాకు ద్వారా ఈ తగ్గుదల నుండి బయట పడే క్రమంలో అనూహ్య ధర ఇచ్చారన్నారు.బర్లీ పొగాకు సాగుకు కౌలు రైతులు, రైతు కూలీలు ఎగబడి సాగు చేశారన్నారు.అయితే నేడు ధరలు రాక, పెట్టిన పెట్టుబడులు నష్టపోతామని తీవ్ర మనోవేదనకు గురవుతున్న పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకొందన్నారు. రైతులు, కౌలు రైతులు చెబుతున్న ప్రకారం గత ఏడాది ధరల్లో సగం ధర కూడా రావటం లేదని,బ్లాక్ బర్లీ అయితే అడిగే నాథుడే లేదని వాపోతున్నారన్నారు.ఎకరా బర్లీ పొగాకు సాగుకు రూ. 1.50 లక్షలు ఖర్చయిందని, ఎకరాకు సరాసరిన 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, వాతావరణం కారణంగా, విత్తన మూలంగా రావలసినంత తూకం రావడం లేదని, సాగు సమయంలో ప్రోత్సహించిన వ్యాపారుల తాబేదారులు ఇప్పుడు మాట మార్చి కావలసిన దానికంటే చాలా ఎక్కువ ఉత్పత్తి జరిగిందని, అందుచేత తొందరపడి అధిక ధర లకు కొనుగోలు చేయవలసిన పరిస్థితి లేదని చెబుతూ రైతులను మానసికంగా దెబ్బతీసి,అతి తక్కువ ధరలకు బదులు మాట్లాడకుండా అమ్ముకునే పరిస్థితిని కల్పిస్తున్నారన్నారు . గత ఏడాది అడుగు బర్లీ పొగాకును క్వింటా రూ. 15 వేలు మేర కొనుగోలు చేశారని,అయితే అదే పొగాకును ఈ ఏడాది రూ. 3 వేలుకు మించి అడగటం లేదన్నారు. మధ్య వరస బర్లీ పొగాకును గత ఏడాది రూ. 17 వేలు మేర కొనుగోలు చేశారన్నారు.అయితే ఈ పొగాకు అమ్మకాలు ఇంకా ప్రారంభం కావలసి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలుగజేసుకొని బర్లీ పొగాకు కు గిట్టుబాటు ధరలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. సాగు సమయంలో చిలువలు పలువలుగా వర్ణించి అత్యధిక సాగుకు కారణభూతులైన వ్యాపారుల అనుచర గణాన్ని కట్టడి చేయని ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే నేడు ఈ సంక్షోభం ఆవిర్భవించింది. జాప్యం జరిగితే రైతుల ప్రాణాలకు ముప్పు వాటిని ప్రమాదం ఉందని హెచ్చరించారు.

మీ పిల్లల భవిష్యత్తుకు భరోసా ఏపీ మోడల్ స్కూల్

విశాలాంధ్ర - కనిగిరి : స్థానిక మోడల్ స్కూల్ చైర్మన్ పందిటి మోహన్ గురువారం శివనగర్ కాలనీ, రాజీవ్ నగర్ కాలనీలలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల్ని కలిసి ఐదో తరగతి పూర్తి అవుతున్న విద్యార్థిని, విద్యార్థులను కనిగిరి మోడల్ స్కూల్లో చేర్పించాలని కోరారు. ఆన్లైన్లో అప్లికేషన్ చేయించి పరీక్ష రాసేందుకు ప్రోత్సహించాలని అన్నారు. మోడల్ స్కూల్లో విలువలతో కూడిన విద్య, క్రమశిక్షణ, ఆంగ్ల మాధ్యమంలో మంచి బోధన, హాస్టల్ వసతితో ఆహ్లాదకరమైన వాతావరణంలో అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మోడల్ స్కూల్ కి కరపత్రాలను కాలనీవాసులకు అందజేశారు.

ఉభయ దేవాలయాలను కాంతిలాల్ దండే దంపతులు సందర్శన

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకంలోని ప్రముఖ దేవాలయాలయిన త్రిపురాంతకేశ్వర బాలా త్రిపుర సుందరీ దేవి ఆలయాలని రాష్ట్ర రహదారులు భవనాల శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే దంపతులు సందర్శించారు. ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు విశ్వం ప్రసాద శర్మలు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు అందించారు. అయన వెంట తాహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ ముకుంద హరి, ఆలయ సూపరిడెంట్ రంగరాజు, శ్రీనివాస్ ఉన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శుక్రవారం 14 | మార్చి | 2025

పర్యావరణాన్ని

పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచాలి

- ప్లాస్టిక్ ఉద్గారాలను పూర్తిగా నిషేధించాలి
- పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి
- ప్రభుత్వ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమం
- పర్యావరణ ప్రజలకు అవగాహన
- బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : స్వచ్ఛాంధ్ర కార్యక్రమంతో పర్యావరణాన్ని పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహణపై జిల్లా అధికారులు,మండల ప్రత్యేక అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ఉద్గారాలను పూర్తిగా నిషేధించాలని కలెక్టర్ తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని, విక్రయాలను సైతం అరికట్టాలన్నారు.భూమిలో కుళ్లిపోయే పదార్థాలను మాత్రమే వినియోగించాలని కలెక్టర్ చెప్పారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం ఒక అంశాన్ని ప్రామా ణికంగా తీసుకుని పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. కాలుష్యంతో దెబ్బ తింటున్న పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. ఈనెల 15వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, పరిశ్రమలు,ఆర్టీసీ బస్టాండ్, కూంగాయలు మార్కెట్,మార్కెట్ యార్డు, రైతు బజార్లు,దేవాలయాలు,పర్యాటక ప్రాంతాలు,ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు,ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు.స్వచ్ఛాంధ్ర జిల్లాస్థాయి కార్యక్రమం సూర్యలంక బీచ్ వద్ద శనివారం ఉదయం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు.ప్రజలలో విస్తృతమైన ప్రచారం చేయలన్నారు.పారిశుద్ధ్య కార్యక్రమాల ద్వారా పర్యావరణానికి, ప్రజలకు కలిగే మేలుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రతి గ్రామంలో తాగునీటి చెరువులన్ని ఈ కార్యక్రమంతో పరిశుభ్రపరచాలన్నారు. పర్యావరణానికి హాని లేని వస్తువులను మాత్రమే ప్రజలు వినియోగించేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భూమిలో కలిసిపోయే పదార్థాలకు మాత్రమే ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టే ఈ కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు.వారు నిర్వహించే కార్యక్రమాలకు ఫోటోలు తీసి స్వచ్ఛాంధ్ర వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేయాలన్నారు. రాష్ట్రస్థాయిలోనూ పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. శ్రద్ధతో నిక్కచ్చిగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,సీపీఓ కె.శ్రీనివాసరావు,జిల్లా అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్లమాంబ జయంతి

విశాలాంధ్ర - చీరాల : కవయిత్రి మొల్లగ ప్రఖ్యాతిగాంచిన కుమ్మర మొల్లమాంబ జయంతి వేడుకలు చీరాలలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా గడియారస్తంభం సెంటర్లో కవయిత్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఆనాటి సమాజంలోని విపరీతపు పోకడలను ఎదిరించి,రాచరిక ధర్మన్ని నిలువరించిన మహిలామని మొల్లమాంబ అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో చీరాల టీడీపీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, కౌతవరపు జనార్దన్,గుమ్మడి ఏసు రత్నం, సూరగాని నరసింహారావు,పద్మిని,చంద్ర పాల్గొన్నారు.

నాగాంజనేయులు ఉన్నత స్థానాలు అధిరోహించాలి

విశాలాంధ్ర - చీరాల : పంచల వేంకట నాగాంజనేయులు అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థానాలు అధిరోహించాలని వేటపాలెం జనసేన మండల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు,టీడీపి సీనియర్ నాయకులు గుద్ధంటి చంద్రమౌళి అన్నారు. గురువారం చీరాల అంబేద్కర్ భవన్‌లో మిజోరం సెంట్రల్ యూనివర్శిటీ ఈసి హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్‌గా మిజోరం రాష్ట్ర కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కన్వీనర్‌గా ఎంపికైన పంచల వేంకట నాగాంజనేయులును ఘనంగా సన్మానించారు. షేక్ జిలానీ,యు.మొహిన్‌చంద్,బొడ్డు అనిల్ కుమార్,విటివై కుమార్,దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ,కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలామ్ పాల్గొన్నారు.

పిఎంఏవై కింద పక్కా గృహాల నిర్మాణం

విశాలాంధ్ర - వేమూరు : స్వర్ణాంధ్ర విజన్-2047 నాటికి అందరికి ఇల్లు ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై పథకం కింద నిరుపేదలకు పక్కా గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని హౌసింగ్ డిఇ సీతారామయ్య తెలియజేశారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇల్లు నిర్మించుకోలేక మధ్య దశలో నిలిచిపోయిన గృహాల లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఎస్సీలకు 50,000 బీసీలకు 50,000, ఎస్టీలకు 75 వేల రూపాయలు చొప్పున అదనంగా అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అదేవిధంగా పీఎంఏవై 1.0 కింద నూతనంగా గృహ గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులు కూడా ఇల్లు నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆదేశాల మేరకు నూతన గృహాలు నిర్మించుకునే లబ్దారుల ఎంపికకు విస్తృత ప్రచారం చేయటం జరుగుతుందన్నారు.కావున నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో అర్హులైన నిరుపేదలు ప్రభుత్వ గృహ నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జయకేతనం పిఠాపురం చిత్రాడలో నేడు జరుగు జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి కోరారు.పటేల్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో చలో పిఠాపురం పోస్టర్‌ను జనసేన పార్టీ నాయకులు అఖండ ఫౌండేషన్ చైర్మన్ విన్నకోట సురేష్ పార్టీ నాయకులు కార్యకర్తలుతో కలసి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ సీనియర్ నాయకులు కారుమూరి ఆంజనేష్, కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ,మహేష్,మడసాని బాలాజీ, కామిశెట్టి సాయి,దాసరి వినోద్,టీ.సాగర్,శివ పార్వతి,సిహెచ్ వంశీ,సిహెచ్ సాయి,డి.బాల కోటేశ్వరరావు,డి.కిషోర్ పాల్గొన్నారు.

ప్రజలకు ఆకట్టుకున్న మొల్ల రామాయణం

- జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : సామాన్య ప్రజలను ఆకట్టుకునే విధంగా మొల్ల రామాయణాన్ని రచించారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో కవియిత్రి ఆతుకూరి మొల్లమాంభ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొల్లమాంభ కడప జిల్లా బద్వేలు గ్రామంలో జన్మించారని ఆయన అన్నారు.మొల్ల అంటే జాస్మిన్ అని అర్థమని ఇది దేవునికి ఇష్టమైన పువ్వని ఆయన అన్నారు.కవిత్రి ఆతుకూరి మొల్లమాంబ రచించిన మొల్ల రామాయణం ఎంతో సరళంగా ఉంటుందని ఆయన అన్నారు.మొల్ల రామాయణంలో చాలా సరళమైన తెలుగు పదాలను ఉపయోగించి సంస్కృత పదాలను తక్కువగా వినియోగించారన్నారు.మల్ల కవిత్వం నాలుకపై తేనెలా ఉంటుందని తేనె నాలుకకు తగిలిన వెంటనే అనుభూతి చెందినట్లుగానే ఉంటుందన్నారు.మొల్ల శ్రీనాథ,విజయనగర సామ్రాజ్యంలోని కవులకు సమకాలి కురాలుగా నిలి చారన్నారు.స్వేచ్ఛ సమానత్వం లేని రోజుల్లో బాగా చదువుకొని మల్ల రామాయణాన్ని రచించారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి.జి గంగాధర్ గౌడ్,జిల్లా వెనుకబడిన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల,జిల్లా పౌర సంబంధాల అధికారి మోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

నీటి కుళాయిల పన్నులు చెల్లించాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం పంచాయతీ పరిధిలోని ప్రజలు తమ ఇంటి,నీటి కుళాయిల పన్నులను త్వరితగతిన చెల్లించాలని నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీని వాసరావు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మా ట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించి ఇంటి,నీటి కుళాయిల పన్నులను ఈ నెల 31 లోపు చెల్లించి రసీదులు పొందాలని చెప్పారు .పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లలోని చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా తడి,పొడి చెత్తను వేరు వేరుగా డస్ట్ బిన్‌లలో వేసి ఉంచాలని చెప్పారు.వీధుల్లో పంచాయతీ చెత్త వాహనం వచ్చినప్పుడు ఆ చెత్తను అందులో వేయాలని ప్రజలకు సూచించారు.

కారుమూరి మృతి బాధాకరం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వెటరన్ క్రికెట్ క్రీడాకారుడు కారుమూరి శ్రీను పార్థీవదేహానికి పేర్లి సునీల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ధైర్యశాలి ఆదర్శమూర్తి కారుమూరి అని కొనియాడారు. బాపట్ల పట్టణం భీమావారిపాలెం కారుమూరి శ్రీనివాసరావు వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తూ తెల్లవారుజామున గుండె పోటుతో అకాల మరణం పొందడం బాధాకరం అన్నారు. అకాల మరణానికి చింతిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 21,22,23 తేదీల్లో జాతీయస్థాయిలో నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. గురువారం కళాశాలలో చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్ మరియు కళాశాల డైరెక్టర్ మసూద్ అలీబేగ్ ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.